www.namasthehyderabad.in

మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :223 ఎడిటర్: గొడిశాల సోమయ్య శనివారం 11-01-2025 పేజీలు :4 వెల : 2రూ

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## కలెక్టర్లూ.. మారండి!

- ఇష్టం లేకుంటే చెప్పండి.. వేరేచోటకు పోస్టింగ్
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు
- ఈ నెల 26 నుంచి 4 ప్రతిష్ఠాత్మక పథకాలు
- 24 లోగా గ్రామ సభలను నిర్వహించాలి
- అర్హులందరికీ 'రైతు భరోసా' సొమ్ము ఇవ్వండి
- భూమిలేని కూలీలకు 'ఆత్మీయ భరోసా'
- గతంలోని అర్హతలతోనే కొత్త రేషన్ కార్డులు
- ముందుగా అత్యంత పేదలకు ఇందిరమ్మ ఇళ్లు
- కలెక్టర్ల సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు
- 26 తర్వాత ఆకస్మిక తనిఖీలు చేస్తానని వెల్లడి



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, జనవరి 10 : జిల్లాల కలెక్టర్ల పనితీరుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. కొంతమంది కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్లడంలేదని, ఆఫీసుల్లోనే కూర్చుని పని చేయాలనుకుంటున్నారని తప్పుబట్టారు. ఇది మంచి పద్ధతి కాదని, వారు మారాలని, ఇక నుంచైనా క్షేత్రస్థాయికి వెళ్లాలని సూచించారు. ఐఏఎస్ అధికారి జిల్లా కలెక్టర్‌గా పనిచేయడం ఓ మధురానుభూతి అని చెప్పారు. "ఒకవేళ ఎవరికైనా కలెక్టర్‌గా పనిచేయడం ఇష్టం లేకపోతే చెప్పండి.. వేరేచోట పోస్టింగ్ ఇస్తా" అని అన్నారు. శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో సచివాలయంలో ముఖ్యమంత్రి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్లకు ప్రత్యేకంగా కొన్ని సూచనలు చేశారు. "గతంలో ఉమ్మడి జిల్లాలుగా ఉన్నప్పుడు ఒక జిల్లాకు వెళ్లాలన్నా, ఏదైనా తండాలు, మారుమూల ప్రాంతాలకు వెళ్లి రావాలన్నా కనీసం రెండు రోజుల సమయం పట్టేది. ఇప్పుడు ఆ సమస్య లేదు.. ఏ జిల్లాలోని ఏ మారుమూల ప్రాంతానికి వెళ్లి రావాలన్నా రెండు, మూడు గంటల్లో తిరిగి వచ్చే అవకాశాలున్నాయి. కలెక్టర్లు అందరూ జిల్లాల్లో పర్యటనలు చేయాలి. క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా చర్యలు తీసుకోవాలి. మీరు మంచి పేరు తెచ్చుకుని, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి. ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో సహకరించాలి" అని సీఎం రేవంత్ అన్నారు. మహిళా ఐఏఎస్‌లతోపాటు ఐపీఎస్ అధికారులు కూడా నెలలో ఒక్కసారైనా బాలికల హాస్టళ్లను సందర్శించాలని, అక్కడే రాత్రి బస చేసి.. విద్యార్థుల అవసరాలను, సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని సూచించారు. వారి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేది కలెక్టర్లేనని, వారి పనితీరే ప్రభుత్వ పనితీరుకు కొలమానం అవుతుందని అన్నారు. ఎప్పటికప్పుడు తమ పనితీరును మెరుగుపరచుకోవాలని సూచించారు. ఇటీవల కులగణన సర్వేను విజయవంతంగా పూర్తి చేశారంటూ అన్ని జిల్లాల కలెక్టర్లను అభినందించారు.

## బెనిఫిట్ షోలు రద్దంటూ.. స్పెషల్ షోకు అనుమతులా?




- 'గేమ్ చేంజర్' అదనపు షోలు, టికెట్ల రేట్ల పెంపునకు ఎలా అనుమతిస్తారు?
- తెల్లవారు జామున 4 గంటలకు ప్రత్యేక ప్రదర్శనలు అవసరమా..?
- పునఃసమీక్షించాలంటూ హోంశాఖ ముఖ్య కార్యదర్శికి హైకోర్టు ఆదేశాలు
- ఇకనైనా సర్కారు కళ్లు తెరవాలంటూ వ్యాఖ్య
- రాత్రి 12 గంటల తర్వాత సినిమాలు, పబ్బులు ఎందుకని నిలదీత
- పౌరుల జీవించే హక్కును కాపాడేందుకు ఎంత దూరమైనా వెళ్తామని స్పష్టం

**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, జనవరి 10 సినిమా బెనిఫిట్ షో, స్పెషల్ షోలకు అనుమతులు, టికెట్ల రేట్ల పెంపు అంశంలో రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టులో ఇబ్బందికర పరిస్థితి ఎదురైంది. గేమ్ చేంజర్ సినిమాకు తెల్లవారుజామున 4 గంటలకు స్పెషల్ షోతోపాటు అదనపు షోలు వేయడానికి, టికెట్ల రేట్లు పెంచుకోవడానికి అనుమతినిస్తూ హోంశాఖ ముఖ్య కార్యదర్శి ఇచ్చిన మెమోను పునఃసమీక్షించి మళ్లీ నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. పుష్ప–2 సినిమా తొక్కిసలాట నేపథ్యంలో బెనిఫిట్ షోలకు అనుమతివ్వబోమని చెప్పి స్పెషల్ షో పేరిట అనుమతివ్వడాన్ని తప్పుబట్టింది. అలాగే ఏ నియమ నిబంధనల ఆధారంగా టికెట్ రేట్లు పెంచారని నిలదీసింది. తాము ఇచ్చే ఆదేశాలతో ప్రభుత్వం కళ్లు తెరవాలని వ్యాఖ్యానించింది. అసలు రాత్రి 12 గంటల తర్వాత సినిమాలను, పబ్బులను నిషేధించాలని.. 16 ఏళ్ల లోపు పిల్లలు సినిమాలకు అనుమతించకుండా రూల్స్ తేవాలని పేర్కొంది. బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వమని పేర్కొంటూనే గేమ్ చేంజర్ సినిమాకు అదనపు షోల ప్రదర్శనకు, టికెట్ల రేట్ల పెంపునకు అనుమతినిస్తూ హోంశాఖ ముఖ్య కార్యదర్శి మెమో జారీచేయడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో వేర్వేరు పిటిషన్‌లు దాఖలయ్యాయి. వీటిపై జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది.

## మహా అప్పు కావాలి!

### హైదరాబాద్‌కు ఏడాదిన్నరలో రూ.20 వేల కోట్లు అవసరం




- 4 నెలల్లో కనీసం రూ.5 వేల కోట్లు
- రుణ మార్కెట్ ద్వారా నిధుల సేకరణకు హెచ్ఎండీఏ కసరత్తు
- సలహాదారు లేదా బ్యాంక్ మర్చెంట్ నియామకానికి టెండర్ల ఆహ్వానం
- ప్రభుత్వ గ్యారెంటీ ఉన్నా, లేకున్నా రుణాలు ఇప్పించాలని స్పష్టీకరణ
- నిధులు లేక పెండింగులో పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు

హైదరాబాద్ సిటీ, జనవరి 10: రాజధాని నగరంలో వివిధ పనుల కోసం 'హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ' (హెచ్ఎండీఏ) రూ.20 వేల కోట్ల రుణాలను సేకరించేందుకు సిద్ధమైంది. హైదరాబాద్ నగర విస్తరణలో మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన ప్రాజెక్టులను చేపట్టేందుకు హెచ్ఎండీఏ వద్ద తగినన్ని నిధులు లేవు. దీంతో అప్పులు చేసి మరీ ఆ ప్రాజెక్టులను పట్టాలెక్కించేందుకు హెచ్ఎండీఏ కసరత్తు చేస్తోంది. దీనికోసం ఏడాదిన్నరలోనే రూ.20 వేల కోట్ల రుణాలను సేకరించేందుకు చర్యలు చేపట్టింది. ఈ మేరకు రుణాల ప్రతిపాదనలు సిద్ధం చేసి వాటిని కార్యరూపంలో పెట్టేందుకు అవసరమైన సలహాదారు లేదా బ్యాంకు మర్చెంట్‌ను నియమించేందుకు టెండర్లను ఆహ్వానించింది. ప్రభుత్వం గ్యారెంటీ ఉన్నా.. లేకున్నా రుణాలు ఇప్పించాలంటూ ఈ టెండర్లలో హెచ్ఎండీఏ స్పష్టం చేసింది.

## అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదు

- ఆత్మస్థైర్యం కోల్పోకుండా పోరాడండి
- కేటీఆర్‌కు కేసీఆర్ దిశానిర్దేశం
- ఎర్రవల్లిలో కేసీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నేతలు



2లో

## నేనూ మనిషినే.. భగవంతుణ్ని కాదు!

న్యూఢిల్లీ, జనవరి 10: ప్రధాని మోదీ తొలిసారి ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఇదే ఒక విశేషమైతే.. రెండు గంటల పాటు సాగిన ఈ ఇంటర్వ్యూలో ఆయన తన శైలికి విరుద్ధంగా మాట్లాడి, అందరినీ ఆశ్చర్యపరిచారు. తానూ మనిషినేనని, పొరపాట్లు జరుగుతాయని చెప్పారు. "గుజరాత్ సీఎంగా ఉన్న సమయంలో కష్టపడి పనిచేయడానికి ఉన్న ఏ అవకాశాన్నీ వదలబోనని చెప్పా. నా కోసం ఏమీ చేసుకోలేదు. నేను దురుద్దేశంతో ఎన్నడూ తప్పులు చేయలేదు. ఇదే నా జీవన మంత్రం. తప్పులనేవి అనివార్యమైనవి. నేను కూడా చేసే ఉంటా. ఎందుకంటే నేనూ మనిషినే! నేనేమీ భగవంతుణ్ని కాదు కదా?" అని మోదీ పేర్కొన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త, జెరోదా సహ

2లో



NH paper 11-01-25 (4).pmd 1 1/11/2025, 5:38 AM

# అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదు

మర్కుక్/హైదరాబాద్, జనవరి 10 : బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలిశారు. ఫార్ములా ఈ-కారు రేసు కేసులో శుక్రవారం ఏసీబీ విచారణ అనంతరం శనివారం ఆయన సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భవిష్యత్ కార్యాచరణపై కేటీఆర్‌కు కేసీఆర్ దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. పైశాచిక ఆనందం కోసం సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ మాజీ మంత్రులను, ఎమ్మెల్యేలను భయపెట్టి అనవసరపు కేసులు పెట్టించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని కేసీఆర్ ఈ సందర్భంగా అన్నారు. ప్రజలు ఇదంతా గమనిస్తున్నారని, మనం ఏ తప్పూ చేయలేదని, ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని కేటీఆర్‌తో చెప్పారు. ఏ మాత్రం ఆత్మస్థైర్యం కోల్పోకుకుండా మొండిగా పోరాడాలని సూచించారు. పార్టీ కార్యకర్తలు ఎవరూ అధైర్యపదొద్దని, సంక్రాంతి తర్వాత నియోజకవర్గస్థాయి వారిగా అందరినీ స్వయంగా తానే పిలిపించుకుని మాట్లాడతానని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కేటీఆర్‌తో పాటు ఎమ్మెల్యే కౌశిక్‌రె డ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, పార్టీ నేత కార్తీక్‌రెడ్డి కేసీఆర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

# నేనూ మనిషినే.. భగవంతుణ్ని కాదు!

వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ పాడ్‌కాస్ట్‌లో ప్రధాని మోదీ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇద్దరూ పలు ఆసక్తికర విషయాలపై మాట్లాడుకున్నారు. ఇంటర్వ్యూ ట్రైలర్‌ను మోదీ తన ఎక్స్ ఖాతాలో పెట్టారు. తొలుత వీడియో ట్రైలర్‌ను పోస్ట్ చేసిన కామత్.. శుక్రవారం పూర్తి వీడియోను విడుదల చేశారు. దాదాపు 2 గంటల పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో రాజకీయాలు, చిన్నతనంలో జరిగిన ఘటనలు, స్నేహితులు, ప్రధానిగా బాధ్యతలు, నాయకత్వ సవాళ్లు వంటి పలు అంశాలపై ఇద్దరూ చర్చించుకున్నారు. ఆరంభంలో నిఖిల్ కామత్ మాట్లాడుతూ.. 'ప్రధానిని ఇంటర్వ్యూ చేస్తున్నానంటే ఒకింత భయంగా ఉంది' అన్నారు. దానికి మోదీ బదులిస్తూ.. 'ఇదే నా తొలి పాడ్‌కాస్ట్. దీన్ని ప్రజలు ఎలా స్వీకరిస్తారో తెలియదు' అనడంతో నవ్వులు విరిశాయి. రాజకీయాల్లోకి రావాలనుకునే యువతకు మీరిచ్చే సూచన ఏంటి? అని నిఖిల్ కామత్ ప్రధానిని అడగ్గా.. "రాజనీతి కలిగిన వ్యక్తులు రావాల్సిన అవసరం ఉంది. ప్రజాసేవ చేయాలన్న మిషన్‌తో రాజకీయాల్లోకి రావాలి కానీ, వేరే యాంబిషన్(లక్ష్యం)తో కాదు" అని సమాధానమిచ్చారు. రాజనీతి కలిగిన నాయకులు ఉన్నారా? అని అడగ్గా.. దేశంలో అలాంటి యువ నాయకులు ఎంతో మంది ఉన్నారని మోదీ చెప్పారు. ఒకరి పేరు చెబితే మిగిలిన వారికి అన్యాయం సినట్లవుతుందన్నారు.

# సెయింట్ ఆంథోనీ పాఠశాలల్లో ముందస్తుగా సంక్రాంతి వేడుకలు





**ధర్మసాగర్ జనవరి 10 నమస్తే హైదరాబాద్**

ధర్మసాగర్ మండలం కరుణాపురం గ్రామంలోని సెయింట్ ఆంథోని పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. పాఠశాలలకు శనివారం నుండి సంక్రాంతి సెలవులు ప్రకటించడంతో శుక్రవారం రోజున సెయింట్ ఆంథోనీ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు . విద్యార్థులకు పండగల విశిష్టత సాంప్రదాయాలు సంస్కృతిల విషయాలు అర్థమయ్యేలా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల సమక్షంలో భోగి మంటలు, రంగురంగుల ముగ్గులు వేసి , గాలిపటాలు ఎగరవేసి , పండుగ వాతావరణం లో ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థులు కూడా ఆటపాటలతో చిందులు వేస్తూ సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేల్పుల అశోక్ , పాఠశాల ఉపాధ్యాయులు రాధిక, రవళి, దేవకి, శ్రీలత ,ఉషశ్రీ , శ్రీకాంత్ సుమలత , చంద్రశేఖర్, సుమ , అక్బర్ , రాధిక,రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# పిర్జాదిగూడ 2వ డివిజన్ అభివృద్ధికి బాటలు

- కౌన్సిల్ సమావేశంలో రెండో డివిజన్ అభివృద్ధికి పలు తీర్మానాలు
- డివిజన్ సమస్యలపై కార్పొరేటర్ సుభాష్ నాయక్ ప్రత్యేక దృష్టి




**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో మేయర్ అమర్ సింగ్ ఆధ్వర్యంలో సాధారణ సర్వసభ్య సమావేశము జరిగింది. ఈ సమావేశంలో 2వ డివిజన్ కార్పొరేటర్ సుభాష్ నాయక్ డివిజన్లోని సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకురాగా మేయర్ అమర్ సింగ్,డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,కమిషనర్, కార్పొరేటర్లు,కోఆప్షన్ సభ్యులు,చర్చించి 2వ డివిజన్ డివిజన్లో పలు అభివృద్ధి పనులకు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

1) సాయిరాం కాలనీ(%ఎవీణాా% ), ఈస్ట్ శ్రీ సాయి నగర్ కాలనీకి కలిపి డ్రైనేజీ, సిసి రోడ్డు నిర్మాణానికి కు 34 లక్షల రూపాయలు.
2) కాకతీయ నగర్ కాలనీ గణేష్ మండపం నుండి ధరణి కాలనీ 40 ఫీట్ రోడ్ వరకు సీసీ రోడ్డుకు గాను 40 లక్షల రూపాయలు.
3) ధరణి కాలనీకి డ్రైనేజీకి గాను 15 లక్షల రూపాయలు
4) బాపూజీ నగర్ కాలనీకి వీకర్ సెక్షన్ మంచినీళ్ల సౌకర్యార్థం నూతన మంచినీటి పైప్లైన్ నిర్మాణం 10 లక్షల రూపాయలు.
5) భారీ వర్షాలకు 2వ డివిజన్ ప్రజలు పడుతున్నటువంటి బాధలను గమనించి ఎస్ ఎన్ డి పి పనులకు గాను మూడు డివిజన్లకు కలిపి(2,15,16,),3 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది.

పైన తెలిపిన నిధులతో వేసవిలో మంచినీటి సమస్యలు లేకుండా ఉండేందుకు హెచ్ఎమ్ డబ్ల్యూ వాటర్ వర్క్స్ అధికారులతో డివిజన్లో ఉన్నటువంటి లీకేజ్ సమస్యల గురించి ప్రధానంగా చర్చించారు.

డివిజన్లో ఆగిపోయిన పైప్ లైన్లు కంప్లీట్ చేయాలని,అలాగే విద్యుత్ సమస్యలు ఎక్కడైతే త్రీఫేస్ లైన్ లేదో అక్కడ థర్డ్ వైర్ ఏర్పాటుచేసి,17 ఓల్ట్స్ లైట్ ల స్థానంలో 18 ఓల్ట్స్ లైట్లు ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ సుభాష్ నాయక్ కౌన్సిల్ సమావేశంలో కోరడం జరిగింది

# ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించిన మేయర్ అమర్ సింగ్






**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ సమావేశం మేయర్ అమర్ సింగ్ అధ్యక్షతన శుక్రవారం కౌన్సిల్ హాల్‌లో నిర్వహించారు. ఇందులో 32 అంశాలపై చర్చించబడింది. కౌన్సిల్ లో 35 కోట్ల రూపాయల అభివృద్ధి ప్రాజెక్టులకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. సమావేశంలోని ముఖ్యాంశాలు:

1. 10.8 కోట్ల నిధులతో స్ట్రామ్ వాటర్ పైప్ పనులు ఆమోదం.
2. ప్రతి నెల 10 లక్షల నిధులు మంచి త్రాగునీటి సరఫరా మరమత్తులు మరియు ఖర్చుల కోసం కేటాయింపు.
3. 50 లక్షల రూపాయల నిధులతో వీధి దీపాలు మరియు ఇతర అభివృద్ధి పనులకు కేటాయింపు.

ఈ సమావేశంలో మేయర్ అమర్ సింగ్, త్రాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల పునరుద్ధరణ వంటి విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కార్పొరేటర్లు ప్రజల మధ్య ఉండి, వారి డివిజన్‌ల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించాలని సూచించారు.
మేయర్ అమర్ సింగ్ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌ను అభివృద్ధి దిశగా మరింత చురుకుగా ముందుకు తీసుకెళ్లాలని, సమగ్ర ప్రణాళికలతో పీర్జాదిగూడ ప్రాంతాన్ని అభివృద్ధి పరచడంలో కృషి చేస్తామని తెలిపారు.
ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు,కమీషనర్ త్రిలేశ్వర్ రావు, డిఈ సాయినాథ్ గౌడ్, మేనేజర్,
మరియు ఎలక్ట్రికల్, వాటర్ వర్క్స్ ,ఇతర ముఖ్య విభాగాల సంబంధిత అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన పీఏసి చైర్మన్ గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తుందని పీఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని కొండాపూర్,గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హఫీజ్ పెట్, చందానగర్ ,భారతి నగర్ డివిజన్లకు సంబంధించి కల్యాణ లక్ష్మి ,షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 11 మంది లబ్ధిదారులకు లబ్ధిదారులకు శుక్రవారం మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,ప్రసాద్, నరేష్ నాయక్, సంతోష్ ముదిరాజ్ ,శివ ముదిరాజ్, వెంకటేష్, భీమ్ రాజ్ , అవినాష్, చందు, తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నాయకులపై బనాయించిన అక్రమ కేసు కొట్టివేత




**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ )**కాంగ్రెస్ పార్టీను అధికారంలో తీసుకొరవడంకోసం నాటి నియంత బి ఆర్ ఎస్ ప్రభుత్వ అరాచకాలపై చేసిన ధర్నాలకు, నిరసనలకు, ప్రజల పక్షాన, రైతుల కోసం విద్యార్థుల కోసం మరియు ఉద్యోగ నిరుద్యోగుల కోసం చేసిన పోరాటాలకు భయపడి అక్రమ కేసులు పెట్టిన ఎన్ని ఇబ్బందులకు గురి చేసిన పార్టీ మారకుండా బి ఆర్ ఎస్ నాయకుల ఆగడాలకు భయపడ కుండా కోర్టును గౌరవించి ప్రజాస్వామ్యంపై నమ్మకతో ఉండడం వల్ల నేడు అట్టి అక్రమ కేసులను గౌరవ జనగామ జిల్లా కోర్టు ఇవి అక్రమ కేసులు అని నిర్ధారణ చేసి కొట్టివేయడం జరిగింది. వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ. కేసులు కొట్టివేయబడిన వారు.. జంగా రాఘవ రెడ్డి, ఎర్రమల్ల సుధాకర్, వేముళ్ళ సత్యనారాయణ రెడ్డి, నల్ల శ్రీరామ్, చెంచరపు బుచ్చి రెడ్డి, శివరాజ్ యాదవ్, రాజేష్ నాయక్, అజారుద్దీన్, రామచందర్, నర్సింగ్ రావు, పాండు తదితరులు ఉన్నారు.

# సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి



**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జనవరి 10:** గత ప్రభుత్వ హాయంలో గ్రామ పంచాయతీల్లో పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించిన తర్వాతనే గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రభుత్వం నిర్వహించాలని మండల సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు లాకావత్ యాకు నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ దేశానికి గ్రామాలు పట్టుకొమ్మల లాంటివని ప్రభుత్వాలు చెబుతుంటాయి కానీ వాటి వ్యవస్థను పట్టించుకోవడంలో విఫలమయ్యాయని అన్నారు. అలాంటి గ్రామ పంచాయతీలకు గత సంవత్సరం నుండి ఒక్కొక్క గ్రామ పంచాయతీకి పల్లెప్రకృతి వనాలు,క్రీడా ప్రాంగణం, స్మశానవాటికలు, డంపింగ్ యార్డు,వీధి దీపాల నిర్వహణ,ట్రాక్టర్ నిర్వహణ,సీసీ రోడ్డు, డ్రైనేజీ, మిషన్ భగీరథ, స్మశానవాటికలో బోర్ మోటార్, పారిశుద్ధ్య పైపుల లీకేజీ మరమ్మతుల పనుల యం.బి రికార్డు చేసుకొని ఉన్నప్పటికీ పనులపై పెండింగ్ లో బిల్లులు అందక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. గత సర్పంచులకు పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించిన తర్వాతనే ప్రభుత్వం సర్పంచి ఎన్నికలు నిర్వహించాలని లేనిచో గ్రామ పంచాయతీ ఎన్నికలను రాష్ట్ర వ్యాప్తంగా అడ్డుకుంటామని అన్నారు. గ్రామాలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రాలు, దేశాలు అభివృద్ధిపథంలో నడుస్తాయన్నారు.

# మంచినీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు

## కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలో మంజీరా పైప్ లైన్ లీకేజ్ మరమ్మత్తు పనులను జలమండలి అధికారి డీజీఎం వెంకటేశ్వర్లుతో కలసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ప్రజలకు మంచి నీటి సరఫరాకు ఆటంకం కలుగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు కార్పొరేటర్ ఉప్పలపాటి సూచించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కాలనీవాసులకు కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు సునీత, రమేష్ , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్ లో సీసీ రోడ్ల పనులకు పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,జగదీశ్వర్ గౌడ్ శంకుస్థాపనలు

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధి చేస్తూ ముందుకు వెళ్తున్నామని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు.శుక్రవారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్, ఇజ్జత్ నగర్, సాయి నగర్, కాకతీయ హిల్స్, నవ భారత్ నగర్, యశోద హాస్పిటల్ వద్ద, ఆదిత్య నగర్, మాతృ శ్రీ నగర్ కాలనీలలో రూ. 4 కోట్ల 4 లక్షల 20 వేల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి,మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు. నాణ్యతలో రాజీపడకుండా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. మెరుగైన జీవన




ప్రమాణాలు కల్పించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. సెంట్రల్ పార్క్ ఫేజ్–2 కాలనీని అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నమస్తే హైదరాబాద్ క్యాలెండర్ ఆవిష్కరించిన గిద్దె రాంనర్సయ్య



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ ):**దేవరుప్పుల మండల కేంద్రంలో శుక్రవారం నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను తెలంగాణ రాష్ట్ర పాటల రచయిత గిద్దె రాం నర్సయ్య,జిల్లా తెలంగాణ సాంస్కృత సారధి సంజీవ, బి ఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్, బస్వ వెంకన్న, చేతుల మీద ఆవిష్కరించారు.

# అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ గోదా సమేత వెంకటేశ్వర స్వామి, శ్రీ రంగనాథ స్వామి ముక్కోటి ఏకాదశి పూజలు





**పోచారం జనవరి 10 (నమస్తే హైదరాబాద్)**

మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని యంనంపేట గ్రామంలో శ్రీ శ్రీ గోధ సమేత వెంకటేశ్వర స్వామి మరియు శ్రీ రంగనాయక స్వామి వారి ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఈవో భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.

ఆలయ ఈవో భాగ్యలక్ష్మి దేవస్థానానికి నూతనంగా ఎన్నికైన ఆలయ కమిటీ చైర్మన్ డైరెక్టర్ల చేత ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన కమిటీ చైర్మన్ గా నర్రి మంజుల శ్రీశైలం యాదవ్ మరియు డైరెక్టర్లు కు జరిగిన ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భాగ్యలక్ష్మి మాట్లాడుతూ

ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం తెల్లవారుజాము నుండే స్వామివారి దర్శనానికి భక్తులు భారీ ఎత్తున బారులు తీరారు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ తగు జాగ్రత్తలు తీసుకున్నమని అన్నారు.

# గీతకార్మికులలకు కాటమయ్య రక్షక కవచ కిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మందుల సామేల్



**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జనవరి 10:**

తుంగతుర్తి మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో కాటమయ్య రక్షక కవచం కిట్లను శుక్రవారం తుంగతుర్తి నియోజకవర్గ స్థాయి గీత కార్మికులకు తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత జననాయకుడు పేదల పెన్నిధి బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎమ్మెల్యే మందుల సామెల్ పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కల్లు గీత కార్మికులు చెట్లపైకి వెళ్లినప్పుడు ప్రమాదాల బారిన పడకుండా ఉంటారని, వీటిని ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, దీనిని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కల్లుగీత కార్మిక సొసైటీ పరిధిలోని చెట్లపైకి ఎక్కే గీత కార్మికులందరినీ గుర్తించి వారికి రక్షక కవచ కిట్లను అందజేస్తామని తెలిపారు. కాటమయ్య రక్షక కవచం కిట్లను అందజేసిన గీత కార్మికులు వాటిని వినియోగిస్తున్నారా లేదా చూడాలని, ఈ కిట్ల వినియోగం వల్ల కలిగే లాభాలను ఎక్సైజ్ అధికారులు విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, జిల్లా నాయకులు రేగటి రవి ,ఎక్సైజ్ రజిత, ఎంపీడీవో శేషు కుమార్, ఎమ్మార్వో దయానందం, పెద్ద బోయిన అజయ్ దాసరి శ్రీను మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మధు, సగ్గం నర్సయ్య నాయకులు కార్యకర్తలు గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముల్లి పావని జంగయ్య యాదవ్ జన్మదిన వేడుకలు



**ఘట్కేసర్ జనవరి 10 (నమస్తే హైదరాబాద్)**

మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పవనిజంగ యాదవ్ జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ జెడ్పిటిసి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, బిబ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, మండల అధ్యక్షుడు కర్రి రాజేష్ పాల్గొన్నారు.

పవని జంగయ్య మాట్లాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కటి పేరుపేరునా నా ధన్యవాదములు, గత ఐదు సంవత్సరాల నుంచి నా వంతు కృషిగా అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో చేసుకుంటూ వచ్చానని నాకు ప్రతి విషయంలో సహకరించిన పాలవర్గం కి, ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు, కార్యకర్తలు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిళ్ళ ముత్యాల్ యాదవ్, కౌన్సిలర్లు, ప్రధాన కార్యదర్శులు, మాజీ సర్పంచ్ లు మాజీ ఉపసర్పంచ్లు, మాజీ వార్డు సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

